**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 01.06.2018.**

**<u>"నవ నిర్మాణ దీక్ష" వేదిక వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్</u>**

ది.02.06.2018న విజయవాడ బెంజ్‌సర్కిల్ నందు జరుగనున్న "నవ నిర్మాణ దీక్ష" కార్యక్రమాన్ని పురస్కరించుకుని ది.1.06.2018న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు సభ నిర్వహించే వేదిక వద్ద, వేదిక చుట్టు ప్రక్కల ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, పోలీస్ అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించడం జరిగింది.

కార్యక్రమానికి విచ్చేసే వారికి, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో నవ నిర్మాణ దీక్ష కార్యక్రమం ముగిసే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా సిపి గారు తెలియజేశారు.

--xx--